# ఏకాదశులు

## వాటి విశిష్టత




Download Nithra Calendar Click Here
http://bit.ly/ntecpdf



# విన్నపము



నిత్ర పబ్లికేషన్స్ తరపున మేము భక్తి, ఆంగ్ల పరిజ్ఞానం, విద్యా రంగం.. ఇలా అనేక రకములైన పుస్తకములను పి.డి.ఎఫ్. రూపంలో పాఠకులకు సరసమైన ధరలలో అందించుచున్నాము.

కానీ కొందరు పాఠకులు తాము కొనుగోలు చేసిన పి.డి.ఎఫ్. రూపంలో ఉన్న పుస్తకాలను వాట్సాప్ మొదలైన గ్రూపులలో షేర్ చేయుచున్నారు. ఈ విధంగా షేర్ చేయబడిన పి.డి.ఎఫ్. పుస్తకము కొద్ది గంటలలోనే అన్ని గ్రూపులలోకి చేరుచున్నది. దీనివలన మా పి.డి.ఎఫ్. స్టోర్‌లో ఆ పుస్తకము అమ్మకం విషయంలో తీవ్ర ప్రభావమును చూపుచున్నది.

మేము పుస్తకాల రూపకల్పనకు అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి విషయసేకరణకు అనేక గ్రంథములను, అంతర్జాలము శోధించి చేసిన ప్రయత్నములు ఈ విధముగా వ్యర్థమగుచున్నవి. కావున పి.డి.ఎఫ్. పుస్తకములు కొనుగోలు చేసిన పాఠకులు దయచేసి గ్రూపులలో షేర్ చేయవద్దని మా మనవి. ధన్యవాదములతో....

**- నిత్ర యాజమాన్యము**



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

## విషయ సూచిక


| | |
|---|---|
| చైత్ర శుద్ధ ఏకాదశి | 55 |
| చైత్ర బహుళ ఏకాదశి | 63 |
| వైశాఖ శుద్ధ ఏకాదశి | 72 |
| వైశాఖ బహుళ ఏకాదశి | 91 |
| జేష్ఠ శుద్ధ ఏకాదశి | 104 |
| జేష్ఠ బహుళ ఏకాదశి | 118 |
| ఆషాఢ శుద్ధ ఏకాదశి | 129 |
| ఆషాఢ బహుళ ఏకాదశి | 142 |
| శ్రావణ శుద్ధ ఏకాదశి | 150 |
| శ్రావణ బహుళ ఏకాదశి | 158 |
| భాద్రపద శుద్ధ ఏకాదశి | 163 |
| భాద్రపద బహుళ ఏకాదశి | 171 |
| ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి | 176 |
| ఆశ్వయుజ బహుళ ఏకాదశి | 183 |
| కార్తీక శుద్ధ ఏకాదశి | 188 |
| కార్తీక బహుళ ఏకాదశి | 200 |
| మార్గశిర శుద్ధ ఏకాదశి | 207 |
| మార్గశిర బహుళ ఏకాదశి | 216 |
| పుష్య శుద్ధ ఏకాదశి | 222 |
| పుష్య బహుళ ఏకాదశి | 231 |
| మాఘ శుద్ధ ఏకాదశి | 242 |
| మాఘ బహుళ ఏకాదశి | 262 |
| ఫాల్గుణ శుద్ధ ఏకాదశి | 270 |
| ఫాల్గుణ బహుళ ఏకాదశి | 280 |
| పద్మిని ఏకాదశి | 288 |
| పరమ ఏకాదశి | 294 |




నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత



## ఓం గం  గణపతయే నమః



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## సంకటనాశన గణేశస్తోత్రమ్

**నారదొవాచ :**

**ప్రణమ్య శిరసా దేవం , గౌరీపుత్రం వినాయకమ్,**

**భక్తావాసం స్మరేన్నిత్యం, ఆయుఃకామార్థసిద్ధయే.**

**ప్రథమం వక్రతుండం చ, ఏకదంతం ద్వితీయకమ్,**

**తృతీయం కృష్ణపింగాక్షం, గజవక్త్రం చతుర్థకమ్.**

**లంబోదరం పంచమం చ, షష్ఠం వికటమేవ చ,**

**సప్తమం విఘ్నరాజం చ, ధూమ్రవర్ణం తథాష్టమమ్.**

**నవమం ఫాలచంద్రం చ, దశమం తు వినాయకమ్,**

**ఏకాదశం గణపతిం, ద్వాదశం తు గజాననమ్.**



నిత్య 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ద్వాదశ ఈతాని నామాని, త్రిసంధ్యం యః పఠేన్నరః,

న చ విఘ్నభయం తస్య, సర్వసిద్ధికారకం ప్రభో !

విద్యార్థీ లభతే విద్యాం, దనార్థీ లభతే ధనమ్,

పుత్రార్థీ లభతే పుత్రాన్, మోక్షార్థీ లభతే గతిమ్.

జపేత్ గణపతిస్తోత్రం, షడ్భిర్మాసైః ఫలం లభేత్,

సంవత్సరేణ సిద్ధిం చ, లభతే నాత్ర సంశయః.

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ, లిఖిత్వా యః సమర్పయేత్,

తస్య విద్యా భవేత్ సర్వా, గణేశస్య ప్రసాదతః

ఇతి శ్రీ నారదపురాణే సంకటనాశన గణేశస్తోత్రం సంపూర్ణమ్.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత





నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## పక్షము

అనగా 15 రోజులకు(లేదా కచ్చితంగా 14 రాత్రులకు) సమానమైన ఒక కాలమానము. ప్రతి నెలలో రెండు పక్షాలుంటాయి: 1.'శుక్ల పక్షం' (అమావాస్య నుంచి పున్నమి వరకు) రోజు రోజుకూ చంద్రుడితో బాటే వెన్నెల పెరిగి రాత్రుళ్ళు తెల్లగా, కాంతివంతంగా అవుతాయి. (శుక్ల అంటే తెలుపు అని అర్థం) 2.'కృష్ణ పక్షం (పున్నమి నుంచి అమావాస్య వరకు) : రోజు రోజుకూ చంద్రుడితో బాటే వెన్నెల తరిగి రాత్రుళ్ళు నల్లగా చీకటితో నిండుతాయి. (కృష్ణ అంటే నలుపు అని అర్థం).



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## తిథి

వేద సమయానుసారము ఒక చాంద్రమాన రోజును తిథి అంటారు లేదా శాస్త్రీయముగా సూర్యుడు, చంద్రున్ని కలుపుతూ ఉన్న ఆక్షాంశ కోణము 12 డిగ్రీలు పెరగడానికి పట్టే కాలాన్ని తిథి అనవచ్చు. తిథులు రోజులోని ఏ వేళలలో అయినా మొదలయ్యి, అంతమయ్యే అవకాశము ఉంది. ఒక్కొక్క తిథి దాదాపు 19 నుండి 26 గంటల సమయము ఉంటుంది. ప్రతి చాంద్రమాసములో 30 తిథులు ఉంటాయి.



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# పక్షంలోని తిథులు

- పాడ్యమి (అధి దేవత - అగ్ని)
- విదియ (అధి దేవత - బ్రహ్మ)
- తదియ (అధి దేవత - గౌరి)
- చవితి (అధి దేవత - వినాయకుడు)
- పంచమి (అధి దేవత - సర్పము)
- షష్ఠి (అధి దేవత - కుమార స్వామి)
- సప్తమి (అధి దేవత - సూర్యుడు)
- అష్టమి (అధి దేవత - శివుడు)
- నవమి (అధి దేవత - దుర్గా దేవి)
- దశమి (అధి దేవత - యముడు)
- ఏకాదశి (అధి దేవత - శివుడు)
- ద్వాదశి (అధి దేవత - విష్ణువు)
- త్రయోదశి (అధి దేవత - మన్మధుడు)
- చతుర్దశి (అధి దేవత - శివుడు)
- పున్నమి/పూర్ణిమ/పౌర్ణమి లేక అమావాస్య (అధి దేవత - చంద్రుడు)
- చంద్రమానం ప్రకారం పక్షము రోజులలో పదకొండవ తిథి ఏకాదశి. అధిదేవత - శివుడు.



నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

చంద్రుడు భూమిని చుట్టి రావడానికి ఇరవై తొమ్మిదిన్నర రోజులు అవుతున్నాయి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క తిథి అనబడే చాంద్రమాసంలో 30 తిథులు ఉన్నాయి. అమావాస్య నుండి పౌర్ణమి వరకు గల 15 తిథులను శుక్ల పక్షమని పౌర్ణమి నుండి అమావాస్యవరకు గల తిథులను బహుళపక్షమని (కృష్ణ పక్షమి ) అని అంటారు.

అమావాస్య నాడు సూర్య చంద్రులు ఒకే సమయంలో ఉదయించి ఒకే సమయంలో అస్తమిస్తారు. అక్కడ నుండి ఒక్కొక్క రోజు 12 డిగ్రీల చొప్పున చంద్రుడు, సూర్యుని నుండి దూరమౌతాడు. నాల్గవ రోజు చవితి నాడు చంద్రుడు సూర్యుని నుండి 37 డిగ్రీలు మొదలు 48 డిగ్రీలు వెనుక బడతాడు. పదకొండవ రోజు ఏకాదశి నాడు సూర్యుని నుండి 134 డిగ్రీలు వెనుక ఉన్నట్టు. పౌర్ణమి నాడు సూర్యుని నుండి 180 డిగ్రీలు



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఉంటుంది. పైన చెప్పిన రోజుల్లో సూర్యుని నుండి చంద్రుడు దూరముగా ఉన్నందున భూమి ఆకర్షణ శక్తి అధికమవుతుంది.

అలాంటి సమయంలో ఎప్పుడూ భోజనం చేసినట్లు చేస్తే జీర్ణక్రియ సరిగా ఉండదు. అందువలన ఆ కాలంలో శాస్త్ర సూచనలు ఉపవాసం చేయాలని చెబుతాయి. వైకుంఠ ఏకాదశి రోజున చంద్రుడు సూర్యునికి 135 డిగ్రీలు వెనుకబడి ఉంటాడు. ఆనాడు సూర్యుని మార్గానికి దక్షిణాన దూరంగా ఉంటాడు. ఆనాడు కూడా భూమి ఆకర్షణ శక్తి అధికమైనందున ఉపవాసం చేయాలి అని తెలియజేయబడినది. ఏకాదశి రోజు ఉపవాస వ్రతం చేయడం వలన పది రోజుల నుండి తిన్న ఆహారంలో చేరిన మలినాలు ,అధిక కొవ్వు పదార్థాలు కరిగి బయటికి పోతాయి. ఏకాదశిరోజు కడుపు శుభ్రపడుతుంది. ఆ రోజు జీర్ణక్రియకు విశ్రాంతి లభిస్తుంది. మనకు ముఖ్యంగా విటమిన్



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

'ఏ' విటమిన్ 'సి' అవసరపడతాయి. అందు వలన ద్వాదశి నాడు 'ఏ' విటమిన్ అధికంగా కలిగిన ఆకుకూరను, 'సి' విటమిన్ అధికంగా కలిగిన ఉసిరికాయలను ఆహారంలో చేర్చు కుంటున్నాము.

ప్రతిరోజూ మనం సూర్య నమస్కారాలు చేసి ఏకాదశి నాడు ఉపవాసం చేయడం వలన నేత్ర దృష్టికి, దేహానికి ఆరోగ్యం లభిస్తుంది.

ఏకాదశి మహత్యాన్ని తెలుసుకోవాలంటే ఎన్ని పురాణగాథలు చదివినా సరిపోదు. ఈ ఏకాదశిని ఒక వ్రతంలాగా భావించి అన్ని నియమాలతో వ్రతం చేసి పాపాలను పోగొట్టుకుని మోక్షం పొందిన ఎందరో పుణ్యపురుషులు ఉన్నారు. మన పురాణాలలో. ఉపవాసం ఆధ్యాత్మికంగా మనసుకి ప్రశాంతతని ఇవ్వటమే



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

కాదు  శారీరకంగా కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పదిహేను రోజులకొకసారి ఒక రోజు మొత్తం ఏమి తినకుండా ఉండటం వల్ల కడుపుకి విశ్రాంతి లభించి, ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుంది.

మనకి సంవత్సరంలో మొత్తం 24 ఏకాదశులు వస్తాయి. ఒక్కొక్క ఏకాదశికి ఒక్కో ప్రత్యేకత.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## ఏకాదశి వ్రతం ఎలా ఆచరించాలి.. ?

శ్రీ మహావిష్ణువుకి ప్రీతికరమైన ఏకాదశి రోజున ఉదయాన్నే అభ్యంగన స్నానాన్ని ఆచరించి. విష్ణు సహస్ర నామ పారాయణ చేయాలి. ఉపవాస దీక్షను పాటించాలి. ఏకాదశి రోజున హరినామ స్మరణం సకల పాప హరణం. అన్యమైన విషయాలలో మనస్సును చలించనీయక ఏకాగ్ర చిత్తం తో స్వామిని అర్చించాలి. ఉపవాస దీక్షలో పాలు, పళ్ళు భుజించవచ్చు. ఆరోగ్యం సరిగా లేని వారు , చిన్న పిల్లలు వృద్ధులు ఉపవాసం చేయకపోయినా అపచారం కాదు. నేడు వైష్ణవాలయాలలో స్వామివారి దర్శనం చేసుకొని స్వామిని మనసారా ధ్యానించాలి.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

## ఏకాదశుల పేర్లు - వాటి ఫలాలు :-

- చైత్రశుద్ధ ఏకాదశి (పున్నమి ముందు వచ్చే ఏకాదశి) - 'కామదా' - కోర్కెలు తీరుస్తుంది
- చైత్ర బహుళ ఏకాదశి (అమావాస్య ముందు వచ్చే ఏకాదశి) - 'వరూధిని' - సహస్ర గోదాన ఫలం లభిస్తుంది.
- వైశాఖ శుద్ధ ఏకాదశి - 'మోహిని' - దరిద్రుడు ధనవంతుడు అవుతాడు
- వైశాఖ బహుళ ఏకాదశి - 'అపరా' - రాజ్యప్రాప్తి జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి - 'నిర్జల" - ఆహార సమృద్ధి
- జ్యేష్ఠ బహుళ ఏకాదశి - 'యోగిని' - పాపములను హరిస్తుంది
- ఆషాఢ శుద్ధ ఏకాదశి - 'దేవశయనీ' - సంపత్ ప్రాప్తి(విష్ణువు యోగనిద్రకు శయనించు రోజు- తొలిఏకాదశి)
- ఆషాఢ బహుళ ఏకాదశి - 'కామికా' కోరిన కోర్కెలు ఫలిస్తాయి
- శ్రావణ శుద్ధ ఏకాదశి - 'పుత్రదా' - సత్సంతాన ప్రాప్తి



నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

- శ్రావణ బహుళ ఏకాదశి - 'ఆజా' - రాజ్య పత్నీ పుత్ర ప్రాప్తి, ఆపన్నివారణ భాద్రపద శుద్ధ ఏకాదశి - 'పరివర్తన' (యోగనిద్రలో విష్ణువు పక్కకు పొర్లును, అందుకే పరివర్తన యోగసిద్ధి)
- భాద్రపద బహుళ ఏకాదశి - 'ఇందిరా' - సంపదలు, రాజ్యము ప్రాప్తించును
- ఆశ్వయుజము శుక్ల ఏకాదశి - 'పాపంకుశ' - పుణ్యప్రదం
- ఆశ్వయుజము బహుళ ఏకాదశి - 'రమా' - స్వర్గప్రాప్తి
- కార్తీక శుద్ధ ఏకాదశి - 'ప్రబోధిని' - (యోగనిద్ర పొందిన మహావిష్ణువు మేల్కొనే రోజు) జ్ఞానసిద్ధి
- కార్తీక బహుళ ఏకాదశి - 'ఉత్పత్తి' - దుష్టసంహారం (మురాసురుని సంహరించిన కన్య విష్ణుశరీరం నుండి జనించిన రోజు)
- మార్గశిర శుద్ధ ఏకాదశి - 'మోక్షదా' - మోక్షప్రాప్తి (ఇది వైకుంఠ ఏకాదశి)
- మార్గశిర బహుళ ఏకాదశి - 'విమలా' -(సఫలా) - అజ్ఞాన నివృత్తి



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

- పుష్య శుద్ధ ఏకాదశి - 'పుత్రదా' - పుత్రప్రాప్తి (ఇది వైకుంఠ ఏకాదశి)
- పుష్య బహుళ ఏకాదశి - 'కళ్యాణీ' (షట్ తిలా) ఈతిబాధా నివారణం
- మాఘ శుద్ధ ఏకాదశి - 'కామదా' (జయా) - శాపవిముక్తి
- మాఘ బహుళ ఏకాదశి - 'విజయా' - సకలకార్య విజయం
- ఫాల్గుణ శుద్ధ ఏకాదశి - 'ఆమలకీ' – ఆరోగ్యప్రదం
- ఫాల్గుణ శుద్ధ ఏకాదశి - 'సౌమ్య' - పాపవిముక్తి



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

(కొన్నికొన్ని పురాణాలలో ఏకాదశులకున్న పేర్ల విషయంలో కొన్ని బేధాలున్నాయి.) శారీరక శక్తి ఉన్నవారు మాత్రం ఉపవాసం ఉండాలి. ఏకాదశి జాగరణ తప్పక చేయాలనే నియమం ఏమి లేదు... జాగరణ చేయని వారికి ఏ దోషం వర్తించదు. భగవంతునికి భక్తి ప్రధానం, ఇబ్బంది పడుతూ ...ఎదుటి వారిని ఇబ్బంది పెడుతూ.. ఏం చేసినా ఫలితం ఉండదు. ఉపవాసం అనేది ఫలాపేక్ష రహితం ఉండాలి. కోరికలను మనస్సులో పెట్టుకుని వ్రతాలు, దీక్షలు, ఉపవాసాలు చేస్తే ఫలితం అంతగా లభించదు. సాధారణంగా వ్రతం అంటే ఖర్చుతో కూడుకున్నది అనే భావన ఉంటుంది. కానీ ఏకాదశి వ్రతానికి ఎటువంటి ఖర్చు ఉండదు. పైగా ఖర్చును తగ్గిస్తుంది, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. ప్రతిమాసంలో ఏకాదశికి ముందు రోజు అంటే దశమి రోజు రాత్రి పూట భోజనం చేయకూడదు.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఉన్నవారు, ఉద్యోగులు, శ్రామికులు, పిల్లలు, పెద్దలు తేలికపాటి అల్పాహారాన్ని, పండ్లు, పాలు తీసుకోవాలి. మరుసటి రోజు అంటే ఏకాదశిరోజు ప్రాతఃకాలం అంటే సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం, దైవారాధన, దీపారాధన చేసుకుని తమ తమ కార్యక్రమాలు యథావిధిగా చేసుకోవాలి. మధ్యాహ్నం, సాయంత్రం కూడా ఎటువంటి ఆహారాన్ని తీసుకోవద్దు. అయితే పైన పేర్కొన్న వారు మాత్రం తేలికపాటి అల్పాహారాన్ని మితంగా తీసుకోవాలి. ఉదయం పూట అవకాశం ఉన్నవారు దేవాలయాల సందర్శన, పూజలు, స్తోత్ర పారాయణాలు చేయాలి. వీలైతే తప్పక గోపూజ చేయండి. చాలా మంచి ఫలితం ఉంటుంది. ఏకాదశి రోజు విష్ణునామస్మరణ చేసుకోండి. రాత్రివేళ విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

చదువుకోవడం, విష్ణుసహస్రనామ పారాయణ చేయాలి. మర్నాడు ద్వాదశి పారణ చేయాలి. అంటే ప్రాతఃకాలంలోనే లేచి యధావిధిగా నిత్యకాలకృత్యాలు, దేవతారాధన చేసుకుని వెంటనే శుచితో చేసిన మహానైవేద్యాన్ని దేవునికి నైవేద్యంగా సమర్పించి వెంటనే అతిథి ఉంటే వారికి భోజనం పెట్టి మీరు భోజనం చేయాలి. అతిథి లేకుంటే కొంత అన్నాన్ని బలిభుక్కుల కింద కనిపించే, కనిపించని జీవరాశికి ఇంటి బయట ఒక ముద్ద పెట్టి వచ్చి భోజనాన్ని చేయాలి. దానగుణం, దయాగుణం అలవరచుకోవాలి. సహనం లేని వారు, నిష్ఠ లేని ఉపవాసం ఎంతమాత్రం పనికి రాదు..చేయకూడదు, ఆధ్యాత్మిక పూర్ణత్వాన్ని ఇముడ్చుకుని శాంత స్వభావంతో ఉండాలి. ఎవరితోనూ గొడవలు పడరాదు, దురుసుగా ప్రవర్తించకుండా ఉండగలగాలి. ఎవరిని కోపగించుకోకూడదు. అన్ని



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

వేళలయందు దైవత్వాన్ని కలిగి .. నిర్మలమైన మనస్సుతో దృష్టిని భగవంతునిపై కేంద్రీకరించే శక్తి ఉన్నవారు మాత్రమే ఏకాదశి ఉపవాసం చేయాలి.

జై శ్రీమన్నారాయణ.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## ఏకాదశులు వాటి విశిష్టత



ఏకాదశి అనగానే హిందువులకు గుర్తుకు వచ్చేవి తొలిఏకాదశి ముక్కోటి ఏకాదశి. కొంతమంది ఏకాదశికి ఉపవాసం ఉంటారు. ప్రతి నెలలోనూ రెండు సార్లు ఏకాదశులు వస్తాయి. వీటిలో దేని ప్రత్యేకత దానిదే. ప్రతి నెలకు రెండు పక్షాలు ఉంటాయి. 1. శుక్లపక్షము 2. కృష్ణ పక్షము ... పక్షానికొక ఏకాదశి చొప్పున్న .. ఏడాదిలో ఇరవై నాలుగు ఏకాదశులుంటాయి.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత

ప్రతి నెల పౌర్ణమికి,అమావాస్యకు ముందు ఈ ఏకాదశులు వస్తూ ఉంటాయి. ఆషాఢ శుక్ల ఏకాదశిని ప్రథమ ఏకాదశిగా పరిగణిస్తారు. సంవత్సరం మొత్తంలో ఇలాంటి శుద్ధ ఏకాదశులు 12 వస్తాయి. ప్రతి నెల అమావాస్యకు ముందు వచ్చే ఏకాదశిని బహుళ ఏకాదశి అంటారు. సంవత్సరం మొత్తంలో ఇలాంటి బహుళ ఏకాదశులు 12 వస్తాయి. వీటిలో ప్రతి ఏకాదశికి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ.... హిందువులు ముఖ్యంగా నాలుగు ఏకాదశులను విశేషంగా పరిగణిస్తారు. అవే

1. ఆషాడ శుద్ధ ఏకాదశి ( తొలి ఏకాదశి / శయనేకాదశి )

2. కార్తీక శుద్ధ ఏకాదశి


3. పుష్యశుద్ధ ఏకాదశి (వైకుంఠ ఏకాదశి / ముక్కోటి ఏకాదశి )

4. మాఘశుద్ధ ఏకాదశి (భీష్మ ఏకాదశి) వైకుంఠ ఏకాదశి/ ముక్కోటి ఏకాదశి.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఏకాదశులు - వాటి విశిష్టత





నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.